ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 08.06.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము – కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి బిజెపి సీనియర్ నేత, నరేంద్ర మోదీని ఆహ్వానించారు. ఆయన రేపు సాయంత్రం వరుసగా 3వ సారి ప్రధానమంత్రిగా ప్రమాణం చేయనున్నారు.
2. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు ఈ నెల 12వ తేదీ ఉదయం 11:27 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.
3. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు.
4. పారిస్‌లో జరుగుతున్న ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్కరాజ్ గార్ఫియా - ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్‌పై విజయం సాధించారు.

-------

**REV. NEW PM PRESIDENT**

బిజెపి సీనియర్ నేత నరేంద్రమోదీ వరుసగా 3వ సారి ప్రధానమంత్రి పదవి చేపట్టనున్నారు. నిన్న సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమై ప్రభుత్వ ఏర్పాటుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. దీంతో ఆయనకు ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించారు. రేపు సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది.

రాత్రి 7.15 గంటలకు రాష్ట్రపతి నరేంద్ర మోదీతో పాటు ఆయన మంత్రివర్గ సహచరులతో ప్రమాణం చేయిస్తారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి భవన్ వెలుపల మాట్లాడుతూ, ఎన్‌డిఎ 3వసారి బలమైన, స్థిరమైన , వృద్ధి ఆధారిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నరేంద్రమోదీ అన్నారు. రాష్ట్రపతి తనను ప్రధానమంత్రిగా నియమించారని చెప్పారు. అంతకుముందు, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రతినిధి బృందం కూడా రాష్ట్రపతిని కలుసుకొని బిజెపి పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా నరేంద్రమోదీని ఎన్నుకున్నట్లు పేర్కొంటూ లేఖను సమర్పించింది. ఎన్డీయే భాగస్వామ్య పార్టీల మద్దతు లేఖలను కూడా రాష్ట్రపతికి అందజేశారు. కాగా నిన్న ఉదయం NDA పార్లమెంటరీ పార్టీ తమ నాయకుడిగా నరేంద్రమోదీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. న్యూఢిల్లీలోని పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరిగిన ఎన్‌డిఎ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో, బిజెపి సీనియర్ నాయకుడు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మోదీని ఎన్‌డిఎ నాయకుడిగా ఎన్నుకోవడానికి ప్రతిపాదన చేశారు. దీనికి అన్ని ఎన్‌డిఎ మిత్రపక్షాల నాయకులు మద్దతు ఇచ్చారు. లోక్‌సభలో BJP నాయకుడిగా, BJP పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా కూడా ఆయన ఎన్నికయ్యారు. బిజెపి సీనియర్ నేతలు అమిత్ షా, నితిన్ గడ్కరీలు ఈ ప్రతిపాదనను సమర్థించారు. గత పదేళ్లలో నరేంద్రమోదీ దార్శనికతతో కూడిన ఎన్డీయే ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. దేశం అద్భుతమైన ప్రగతిని, పరివర్తనను చూసిందని ఆయన అన్నారు. భారతదేశానికి సరైన సమయంలో సరైన నాయకుడు ఉన్నారని, అదే నరేంద్ర మోదీ అని చంద్రబాబునాయుడు అన్నారు. ప్రధానమంత్రి మోదీకి మద్దతు తెలుపుతూ బీహార్ ముఖ్యమంత్రి, జేడీ(యూ) అధ్యక్షుడు నితీశ్ కుమార్ - నరేంద్రమోదీ నాయకత్వంలో కలిసి పని చేస్తామని చెప్పారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి, శివసేన (షిండే గ్రూపు) నాయకుడు ఏక్‌నాథ్ షిండే, ఎల్‌జేపీ (ఆర్) చీఫ్ చిరాగ్ పాశ్వాన్, ఎన్సీపీ నేత అజిత్ పవార్, జనసేన అధినేత పవన్ కల్యాణ్, అప్నాదళ్ (ఎస్) నేత అనుప్రియా పటేల్, జేడీ (ఎస్) నేత హెచ్‌డీ కుమారస్వామి కూడా మద్దతు పలికారు.

ఎన్ ఎస్ డి

**N CHANDRABABU NAIDU**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్ చంద్రబాబు నాయుడు ఈ నెల 12వ తేదీ ఉదయం 11:27 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విజయవాడ సమీపంలో ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎన్డీయే సీనియర్ నేతలు, పొరుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరుకానున్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాయుడు ప్రమాణ స్వీకారం చేయబోవడం ఇది రెండోసారి. అంతకుముందు చంద్రబాబునాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పలుమార్లు బాధ్యతలు నిర్వర్తించారు. మొత్తం 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 స్థానాల్లో తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల ఎన్డీయే కూటమి విజయం సాధించింది.

\- ఎన్.ఎస్.డి

**నీట్**

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలని ఖర్గే సామాజిక మాధ్యమంలో కోరారు. నీట్ తో పాటు అనేక పోటీ పరీక్షల్లో పేపర్ లీక్, రిగ్గింగ్, అవినీతి అంతర్భాగం అయిపోయాయని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ అవకతవకలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన చెప్పారు.

ఎన్.ఎస్.డి.

**MUMBAI-RBI- MONTHLY POLICY**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను రిజర్వ్ బ్యాంక్ ద్వై మాసిక ద్రవ్య విధాన సమీక్షను ప్రకటించింది. ఆర్బిఐ ద్రవ్య విధాన కమిటీ సమావేశం ఈ నెల 5 నుంచి మూడు రోజుల పాటు జరిగింది. ఏప్రిల్ లో జరిగిన సమావేశంలో ఆర్బీఐ వాణిజ్య బ్యాంకులు తమవద్ద రుణాలు తీసుకున్నప్పుడు వసూలు చేసే వడ్డీ రేటు అయిన రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగిస్తోంది. వడ్డీ చెల్లింపుల ద్వారా బ్యాంకుల నుండి అదనపు నగదుని తీసుకునేందుకు

ఏర్పాటు చేసిన స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటును 6.25 శాతంగా, బ్యాంకులు ఒడిదుడుకులకు గురి కాకుండా అత్యవసర పరిస్థితులలో ఆర్బీఐ నుండి రుణం పొందడానికి ఏర్పాటు చేసిన మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు, బ్యాంకు రేట్లను 6.75 శాతంగా ఆర్బీఐ నిర్ణయించింది.

ఎన్ ఎస్ డి

**CHHATTISGARH ENCOUNTER**

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో నిన్న జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనా స్థలం నుంచి వారి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. నారాయణపూర్, దంతెవాడ జిల్లా సరిహద్దులో ఎన్‌కౌంటర్ జరిగినట్లు పోలీసు అధికారులు తెలిపారు. అడవిలో మావోయిస్టుల ఉనికి గురించి నిఘా వర్గాలకు సమాచారం అందడంతో, జిల్లా రిజర్వ్ గార్డ్-DRG, ITBP సంయుక్త బృందం గాలింపు చర్య చేపట్టింది. అడవిలో గాలింపు సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ కాల్పుల్లో ముగ్గురు డీఆర్‌జీ జవాన్లు గాయపడ్డారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

- ఎన్ ఎస్ డి

**LIBYAN COAST-BODIES RECOVERED**

ఉత్తర ఆఫ్రికా దేశానికి దగ్గరగా ఉన్న లిబియా తీరంలో పడవల్లోని 160 మందికి పైగా ప్రజలను నిన్న ఒక స్వచ్ఛంద సేవా సంస్థ సంస్థ పడవ రక్షించిందని, ఆ తర్వాత 11 మంది వలసదారుల మృతదేహాలను వెలికితీసిందని డాక్టర్స్ వితౌట్ బోర్డర్స్ (MSF) గ్రూప్ అనే సంస్థ తెలిపింది. రెండు ఆపరేషన్లలో 146 మంది వలసదారులను కాపాడిందని ఆ సమయంలో ఒక పడవలో మరో 20 మంది మృతదేహాలను కనుగొన్నట్లు MSF తెలియచేసింది. అయితే, స్పాటర్ ప్లేన్‌కు కనిపించిన సముద్రంలో తేలియాడుతున్న 11 మంది మృతదేహాలను స్వాధీనపరచుకున్నారు. కాగా 2014 నుండి మధ్య మెడిటరేనియన్ సముద్రంలో 20 వేల మంది సముద్రయాన ప్రయాణీకులు మరణించారని ఐక్యరాజ్యసమితి తెలియచేసింది.

**SOUTH AFRICA – GOVT**

దక్షిణాఫ్రికాలో అధికారంలో ఉన్న ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ – ఏ.ఎన్.సి మే 29న జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో ఖచ్చితమైన మెజారిటీ సాధించలేకపోయింది. ఎన్నికలలో గెలిచిన వివిధ రాజకీయ పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తమ పార్టీ అంగీకరించిందని, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు, ఏ.ఎన్.సి పార్టీ నేత సిరిల్ రామఫోస విలేకరుల సమావేశంలో తెలిపారు. 30 సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న ఏ.ఎన్.సి పార్టీ మొదటిసారిగా ఖచ్చితమైన మెజారిటీ సాధించలేక పోయింది. ఈ ఎన్నికలలో 400 సీట్లకు గాను కేవలం 159 సీట్లు మాత్రమే ఈ పార్టీ సాధించింది.

ఎన్.ఎస్.డి.

**International Day of Yoga 2024**

2024 అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించేందుకు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, ఆయుష్ మంత్రిత్వ శాఖలు సన్నాహకాలు ప్రారంభించాయి. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన జరిగే యోగ దినోత్సవ కార్యకలాపాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, ఆయుష్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేష్ కోటేచా సమీక్షించారు. యోగ పట్ల అవగాహన కల్పించడానికి వైవిధ్యభరితమైన కార్యక్రమాలను నిర్వహించేందుకు సన్నాహకాలు జరుగుతున్నాయి. యోగా వల్ల కలిగే లాభాల పట్ల అవగాహన కల్పిస్తారు. పి.ఐ.బి., ప్రసార భారతి, తదితర విభాగాలతో పాటు, వివిధ మీడియా శాఖలు ముఖ్యమైన కార్యకలాపాల రూపకల్పన చేస్తున్నాయి. దూరదర్శన్, ఆకాశవాణి ద్వారా వివిధ కార్యక్రమాలు ప్రసారమవుతాయి. దూరదర్శన్ ద్వారా యోగా నిపుణుల చేత ఉదయం ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమంతో పాటు, ఇతర కార్యక్రమాలు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

పి.ఐ.బి

**NT. FRENCH OPEN- SEMI FINAL**

పారిస్‌లో జరుగుతున్న ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్కరాజ్ గార్ఫియా 2-6, 6-3, 3-6, 6-4, 6-3తో ఇటలీకి చెందిన జానిక్ సిన్నర్‌పై విజయం సాధించారు. రెండో సెమీ ఫైనల్‌లో ఏడో సీడ్, నార్వేకు చెందిన కాస్పర్ రూడ్ నాలుగో సీడ్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడ్డారు. కాగా మహిళల సింగిల్స్ ఫైనల్ మ్యాచ్ పోలాండ్‌కు చెందిన టాప్ సీడ్ ఇగా స్విటెక్ , ఇటలీకి చెందిన జాస్మిన్ పావోలినీ మధ్య ఈరోజు జరగనుంది.

- ఎన్ ఎస్ డి

**REV – MUMBAI-FESTIVAL**

ముంబయిలో ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు 18వ ముంబయి అంతర్జాతీయ చలన చిత్రోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా ఢిల్లీలో ఈ మధ్యాహ్నం సమాచార ప్రసార శాఖ కార్యదర్శి సంజయ్ జాజు మీడియాతో మాట్లాడుతూ... ఈ చిత్రోత్సవంలో భాగంగా ఢిల్లీ, చెన్నై, పూనె, కోల్ కత్తాలలో 59 దేశాలకు చెందిన 314 సినిమాలు ప్రదర్శిస్తారని చెప్పారు. జపాన్, రష్యా, ఇరాన్, ఇటలీ, వియత్నాం, మాలీ దేశాలకు చెందిన 17 సినిమాలను ప్రదర్శిస్తారు. ఎనిమిది ప్రపంచ ప్రదర్శనలు, ఆరు అంతర్జాతీయ ప్రదర్శనలు, 17 ఆసియా ప్రదర్శనలు, 15 భారత ప్రదర్శనలు వుంటాయి. ముంబయి అంతర్జాతీయ చలనచిత్రోత్సవం ఎమ్.ఐ.ఎఫ్.ఎఫ్ కు మొట్టమొదటిసారిగా ఈ సంవత్సరం 20 బ్రాండ్లకు పైగా కార్పొరేట్ సౌజన్యం అందుతోంది.

NSD

**NHAI-TOLL**

భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ NHAI దేశంలో GNSS ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ పన్ను వసూళ్ళ వ్యవస్థను అభివృద్ధి చేయడానికి, దానిని అమలు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా కంపెనీల నుండి ప్రతిపాదనలను ఆహ్వానించారు. జాతీయ రహదారి వినియోగదారులకు అతుకులు, గతుకులు లేని నిరాటంకమైన సవ్యమైన ప్రయాణాన్ని

రహదారులపై అందించడానికి ప్రస్తుత ఫాస్ట్ ట్యాగ్ పర్యావరణ వ్యవస్థలో GNSS-ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ వ్యవస్థను అమలు చేయాలని NHAI ప్రణాళిక సిద్ధం చేసింది.

- ఎస్ ఎస్ డి

**NT. FRENCH OPEN- SEMI FINAL**

In the French Open Tennis, men's singles semi final match Carlos Alcaraz Garfia of Spain defeated Jannik Sinner of Italy 2-6, 6-3, 3-6, 6-4, 6-3 in Paris. In the second semi final later today, seventh seeded, Casper Ruud of Norway will face fourth seeded, Alexander Zverev of Germany. On the other hand, the Women's singles final wil be held tomorrow between top seeded Iga Świątek of Poland and Italy's Jasmine Paolini.

-

**N CHANDRABABU NAIDU**

Telugu Desam Party National President N Chandrababu Naidu will take oath as Chief Minister of Andhra Pradesh on 12th June at 11:27 am. The oath taking ceremony will take place near Vijayawada. NDA senior leaders and Chief Minsters of neighboring states are expected to attend the swearing in ceremony. This will be the second time Mr Naidu will take oath as the Chief Minister of Andhra Pradesh post bifurcation in 2014 and first Telugu person to take oath as Chief Minister of Andhra Pradesh for the fourth time. NDA alliance of the Telugu Desam Party, the Janasena and Bharatiya Janata Party swept the assembly polls winning 164 of the 175 assembly seats.

-

**REV. NEW PM PRESIDENT**

Prime Minister-designate Narendra Modi met President Droupadi Murmu this evening and staked claim to form the government. The oath taking ceremony will be held on Sunday evening at Rashtrapati Bhawan and the President will administer the oath to Narendra Modi **and his new cabinet at 7.15 PM.** Earlier, an NDA delegation led by BJP President JP Nadda also met the President and submitted a letter stating that Narendra Modi had been elected leader of the BJP Parliamentary Party. Letters of

support from NDA constituent parties were also handed over to the President.

Speaking outside Rashtrapati Bhavan, Mr Modi stated that NDA will form a strong, stable and growth-oriented government. Mr Modi said the President has appointed him as Prime Minister-designate, and he has informed her that they are comfortable with the swearing-in ceremony being held this Sunday. He added that the Rashtrapati Bhavan will work out the rest of the details now and by then, the list of the Council of Ministers will be handed to the President.

**(S/B PM )**

Mr Modi said people have given NDA government one more chance and this 18th Lok Sabha is a House of new and youthful energy. He said his government will fulfill the hopes and aspirations of the people of the country. The Prime Minister-designate said the stable government will prove beneficial for India and its economy, as well as the youth. He assured the nation that his government will not leave any stone unturned to develop the nation at a fast pace.

**(S/B PM)**

**Rashtrapati Bhawan said in a social media post that President Droupadi Murmu today appointed Narendra Modi to the office of Prime Minister of India exercising powers vested in her under Article 75 (1) of the Constitution. The President requested Mr Modi to advise her about the names of other persons to be appointed members of the Union Council of Ministers, and indicate the date and time of the swearing-in-ceremony to be held at Rashtrapati Bhawan.** Earlier in the day, NDA Parliamentary Party unanimously elected Narendra Modi as its leader. During the NDA Parliamentary party meeting at the Central hall of the old Parliament building in New Delhi, Senior BJP Leader and Union Minister Rajnath Singh moved a proposal to elect Mr Modi as NDA leader and it was supported by the leaders of all NDA allies. Mr. Modi has also been elected as the leader of BJP in Lok Sabha, and BJP parliamentary party. Proposing the name of Mr Modi, Rajnath Singh said that he is the most suitable person for this **post**. He said, that this alliance is not a compulsion but it is our commitment. Union Minister's Amit Shah and Nitin Gadkari seconded the proposal. TDP Chief Chandrababu Naidu said, NDA

government under the visionary leadership of Narendra Modi has taken significant initiatives in the last ten years. He said, the country has witnessed remarkable progress and transformation. Mr Naidu said, India is having a right leader at the right time, that is Narendra Modi.

- **(Byte - Chandrababu Naidu)**

Extending his support to Prime Minister Modi, Bihar Chief Minister and JD (U) President Nitish Kumar said that they will work together under Mr Modi's leadership. Mr Kumar said, Mr Modi has served the country and whatever is left he will fulfill in the new term. **(Byte - Nitish Kumar)**

Maharashtra Chief Minister and Shiv Sena (Shinde group) leader Eknath Shinde, LJP (R) Chief Chirag Paswan, NCP leader Ajit Pawar, Jan Sena Chief Pawan Kalyan, Apna Dal (S) leader Anupriya Patel and JD (S) leader H D Kumaraswamy also supported the proposal. Speaking on the occasion, Mr. Modi said, NDA is not a group of parties that have come together for power but it is an alliance committed to work with the spirit of nation first. He said, NDA is the most successful alliance in India's history and our aim will be to reach unanimity in all decisions. Mr Modi said, today, the people of the country have given NDA an opportunity to serve them by forming the government in 22 states. Mr Modi said, the NDA government will focus on good governance, development, and minimum interference in lives of common citizens. He said, in the last ten years, the NDA has worked to take the country to new heights of success. Mr Modi said, a common thing that exists amongst all the leadership pillars of NDA is Good Governance. **(Byte - Narendra Modi)**

In his address, Mr. Modi said the focus will be on good governance, development, quality of life and minimum interference in the lives of common citizens in the next year. He also took a dig at the opposition alliance saying when the results were declared he was concerned if the Electronic Voting Machines are 'dead or alive' referring to the allegations of EVM rigging. He alleged that the opposition tried to blame the EVM and weaken the Election Commission of India. He also attacked the opposition over its poll promises and accused it of misleading the people during the Lok Sabha poll campaign. Mr. Modi also took a dig at Congress saying the party could not touch the

figure of 100 seats in this Lok Sabha polls.

**(Byte - Narendra Modi)** BJP President J P Nadda said, NDA got the majority in Lok Sabha elections for the third consecutive year. He said, the BJP success in Odisha and Andhra Pradesh is praiseworthy. RLD Chief Jayant Chaudhary, several Union Ministers including Piyush Goyal and Anurag Singh Thakur were among others present in the meeting. Besides, Uttar Pradesh Chief Minister Yogi Adityanath, Chief Minister of Gujarat Bhupendra Patel, Madhya Pradesh CM Mohan Yadav, Goa CM Pramod Sawant, Assam CM Himanta Biswa Sarma and Manipur CM N Biren Singh also attended the meeting.

**CHHATTISGARH ENCOUNTER**

In the Bastar division of Chhattisgarh, five Maoists were killed in an encounter today. Their bodies have been recovered from the spot. Police officers said that the encounter took place on the border of Narayanpur and Dantewada district. After receiving intelligence inputs about the presence of Maoists in the forest of Gobel, a joint team of District Reserve Guard-DRG and ITBP had set out on a search operation. During the search operation, an encounter took place in the jungles of Gobel. In the gun battle, three jawans of DRG were injured. Search operation is still going on in the area.

**NHAI-TOLL**

National Highways Authority of India (NHAI) has invited global expression of interest from companies to develop and implement GNSS-based electronic toll collection system in the country. NHAI has planned to implement the GNSS-based Electronic Toll Collection system within the existing FASTag ecosystem to provide seamless and barrier-free tolling experience to National Highway users.

-

**LIBYAN COAST-BODIES RECOVERED**

A charity rescue ship recovered the bodies of 11 migrants off the coast of Libya on Friday after saving more than 160 people from boats close to the North African country, the Doctors Without Borders (MSF) group said. MSF said its Geo Barents search and rescue vessel picked up 146 migrants in two operations and then found a further 20 in a separate boat. However, they also plucked the bodies of 11 people who were seen by a spotter plane floating in the sea. According to an agency report, UN records 20,000 deaths in central Mediterranean since 2014

**UP-YOGI MEETING JOBS AND POWER CUTS**

In Uttar Pradesh, Chief Minister Yogi Adityanath has directed officials to fill government vacancies and complete pending appointments at the earliest and stop frequent power cuts. In the recently held general elections the issues of unemployment, lack of alacrity in filling government vacancies, paper leak and frequent power cuts was raised by opposition. Aakashwani correspondent reports that in a high level meeting held yesterday Chief Minister asked officials to send the proposals regarding the vacant post in the departments to the respective selection commissions. The state government has also provided the facility of E-Proposals to ensure the ease of appointment process. Mr. Yogi further emphasised on examining the rules carefully before sending proposals, making sure no questionable proposals are sent and to decide on a timeline for the selection process.

The issue of frequent power cuts also discussed in the meeting and chief minister said that in the wake of extremely hot weather, state electricity department officials should repair transformers and fix problems like power tripping at the earliest. He directed them to to go for power cuts only when it is absolutely necessary.

Apart from this, Yogi also directed all outstanding payments of the previous season should be made to sugarcane farmers before the start of the new sugarcane crushing season. He directed officials that there needs to be a fixed time frame for addressing public grievances and no carelessness will be tolerated at any level.